

# మొదటిసారిగా భర్త ఇంటి పేరుతో

పెళ్లి తర్వాత ఫస్ట్ టైమ్ అత్తింటి పేరును తన పేరు పక్కన జోడిస్తూ రష్మిక పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరో విజయ్ దేవరకొండతో రష్మిక మందన్న ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏడడుగుల వేసింది. పెళ్లి తర్వాత రష్మిక మందన్న తన పేరును మార్చుకోనున్నట్లు ప్రచారం జరిగింది. పెళ్లైన ఆరు నెలల తర్వాత ఫస్ట్ టైమ్ అత్తింటి పేరుతో ఇన్స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది రష్మిక మందన్న. మైసా షూటింగ్‌లో గాయపడ్డ రష్మిక ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటోంది. ఈ గ్యాప్‌లో పాత ఫొటోలన్నింటిపై రష్మిక కామెంట్స్ చేస్తూ వచ్చింది. అందులో ఓ ఫొటోకు "పిక్చర్ క్రెడిట్ బై రష్మిక దేవరకొండ" అంటూ నేషనల్ క్రష్ రిప్లై ఇచ్చింది.



# తల్లిగా దీపికా పదుకోణ్

రణ్‌భీర్‌కపూర్, అలియా భట్ జంటగా నటించిన బ్రహ్మాస్త్ర మూవీ సీక్వెల్‌పై ఓ ఇంట్రెస్టింగ్ రూమర్ బాలీవుడ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సూపర్ హీరో ఫాంటసీ మూవీలో బాలీవుడ్ అగ్ర హీరోయిన్ దీపికా పదుకోణ్ రణ్ భీర్ తల్లిగా కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఇందులో దేవ్, శివ అనే తండ్రీకొడుకులుగా రణ్‌భీర్ కనిపించబోతున్నారు. శివ తల్లిగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో దీపికా పదుకోణ్ పాత్ర కనిపిస్తుందని సమాచారం. దేవ్ పాత్రకు జోడీగా దీపికా పదుకోణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవలే ఈ పాత్రతో దీపికా పదుకోణ్‌ను డైరెక్టర్ అయాన్ ముఖర్జీ అప్రోచ్ అయినట్లు బాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. షూటింగ్ మొదలుకావడానికి మరో ఎనిమిది నెలల వరకు టైమ్ ఉండటం దీపికా ఈ సినిమాలో నటించడానికి అంగీకరించినట్లు సమాచారం. దాదాపు ఐదు వందల కోట్ల బడ్జెట్‌తో బ్రహ్మాస్త్ర 2ను తెరకెక్కించనున్నట్లు సమాచారం.




# బిగ్‌బాస్ 10లోకి ఛర్మిల?

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 సెప్టెంబర్ సెకండ్ వీక్ నుంచి మొదలుకాబోతుంది. ఈ సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాల్గొనే సెలిబ్రిటీలు ఎవరన్నది అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది. పలువురు యాంకర్లు, టీవీ, సినిమా యాక్టర్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అందులో తెలుగు యాంకర్ ఛర్మిల కూడా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హయ్యెస్ట్ రెమ్యూనరేషన్‌తో ఈ యాంకర్ బిగ్‌బాస్ హౌజ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ రూమర్లపై యాంకర్ ఛర్మిల ఇన్స్టాగ్రామ్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో నిజం లేదని చెప్పింది. నేను బిగ్‌బాస్ 10లో పార్టిసిపేట్ చేయనున్నట్లు, హౌజ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు వస్తోన్న వార్తలన్నీ ఫేక్. అవన్నీ పుకార్లే. నేను బిగ్‌బాస్‌కు వెళ్లడం లేదు అంటూ ఇన్స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టింది. ఛర్మిల బిగ్‌బాస్‌లో పాల్గొనబోతున్నట్లు ఓ మీడియా సంస్థ రాసిన ఆర్టికల్‌ను ఈ పోస్ట్‌కు జోడించింది.

# బాలీవుడ్‌లోకి రీ ఎంట్రీ?

భాగ్యశ్రీ బోర్సే సినీ ప్రయాణం బాలీవుడ్ సినిమాలతో మొదలైంది. బెంగళూరు డేస్‌కు రీమేక్‌గా తెరకెక్కిన యారియన్ 2 తో ఫస్ట్ టైమ్ కెమెరా ముందుకొచ్చింది. ఆ తర్వాత చందూ ఛాంపియన్‌లో నటించింది. ఈ రెండు సినిమాల్లో గెస్ట్ రోల్స్ చేసింది. బాలీవుడ్‌లో అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో టాలీవుడ్‌కు షిఫ్టయ్యింది. ఈ బ్యూటీ దాదాపు నాలుగేళ్ల తర్వాత బాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. ఓ వయలెంట్ లవ్‌స్టోరీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆదిత్య రాయ్ కపూర్ హీరోగా సీనియర్ డైరెక్టర్ మిలాప్ జవేరి దర్శకత్వంలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా మేకర్స్ ఫైనల్ చేశారు.



# రిలీజ్‌కు ముందే మూవీ లీక్

హాలీవుడ్ స్టార్ హీరో జేసన్ స్టాథమ్ కొత్త సినిమా రిలీజ్‌కు ముందే లీకయ్యింది. ఈ సంఘటన హాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జేసన్ నటించిన మ్యూటినీ ఆగస్ట్ 21న థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. హ్యూమన్ ట్రాఫికింగ్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు జీన్ ఫ్రాంకోయిస్ రిచెట్ దర్శకత్వం వహించారు. రిలీజ్‌కు రెండు రోజుల ముందు ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఫ్రీ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. ఫుల్ మూవీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో దర్శనమివ్వడంతో సినిమా లవర్స్ షాకయ్యారు. తమ పొరపాటును గుర్తించిన ఓటీటీ సినిమాను తొలగించింది.

# సుస్మిత నిర్మాతగా వెబ్ సిరీస్

మన శంకరవరప్రసాద్‌గారుతో నిర్మాతగా బిగ్గెస్ట్ సక్సెస్‌ను అందుకున్న మెగా డాటర్ సుస్మిత కొణిదెల ఓ వెబ్‌సిరీస్‌ను నిర్మించింది. ఈ సిరీస్‌కు సుకుమార్ శిష్యుడు దర్శకత్వం వహించాడు. జగమే సంగీతం పేరుతో రూపొందిన ఈ వెబ్‌సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్‌లో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మంధుబాల, అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి కీలక పాత్రల్లో నటించారు. కర్ణాటక సంగీతం బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషనల్ మ్యూజికల్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. రాజకీయంగా మెగా ఫ్యామిలీతో ప్రకాష్ రాజ్‌కు మధ్య విభేదాలు నడుస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌తో పాటు నాగబాబుపై పలుమార్లు ప్రకాష్‌రాజ్ విమర్శలు చేశారు. వాటితో సంబంధం లేకుండా ప్రకాష్ రాజ్ లీడ్ రోల్ చిరంజీవి కూతురు సుస్మిత వెబ్‌సిరీస్‌ను నిర్మించడం ఆసక్తికరంగా మారింది.



